టైలర్ల అభ్యున్నతికి తోడ్పాటు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

టైలర్స్ అసోసియేషన్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఫిబ్రవరి 28 : టైలర్ల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరాగాంధీ మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన టైలర్స్ అసోసియేషన్ జెండాను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించా రు. అనంతరం పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్ నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. టైలర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందనారు. సమావేశంలో అసోసియేషన్‌గౌరవాధ్యక్షుడు సామల సత్యనారాయణ, అధ్యక్షుడు వనం నరేందర్, ఉపాధ్యక్షులు చిట్యాల దావీద్, ప్రధాన కార్యదర్శి కాటబత్తిని రమేశ్, కోశాధికారి పెండెం యాదగిరి పాల్గొన్నారు.

- మునుగోడు : మండల కేంద్రంలో బుధవారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టైలర్స్ డేను నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హూవే చిత్రపటానికి టైలర్స్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ టైలర్లను శాలువాలుతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, టైలర్లు పాల్గొన్నారు.
- హాలియా :హాలియా టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కుట్టు మిషన్ సృష్టికర్త ఎలియాస్ హువే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

విద్యా సామర్థ్యాలను పెంపొందించాలి : డీఈఓ భిక్షపతి

నిడమనూరు :విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈఓ

నిడమనూరు/ తిరుమలగిరి (సాగర్)/నందికొండ, ఫిబ్రవరి 28 : విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ బి.భిక్షపతి అన్నారు. నిడమనూరు, తిరుమలగిరి(సాగర్), హిల్ కాలనీ, పైలాన్ కాలనీ పాఠశాలలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. అనంతరం తరగతి గదిని సందర్శించి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు ఉపాధ్యాయులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించారు. అంతకుముందు మధ్యాహ్న భోజనం మెనూ గురించి అడిగి తెలుసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. తిరుమలగిరి సాగర్‌లో కస్తూర్బా గాంధీ పాఠశాలలో నూతన భవన ర్మాణాన్ని పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సైదానాయక్, వెంకన్న, శ్రీదేవి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

- సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 28 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ జాతీ య సమితి సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో బుధవారం నిర్వహించిన ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చి పదేళ్లవుతుందని, పదేళ్ల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఉద్యోగాల కల్పనలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, పల్లా దేవేందర్‌రెడ్డి, ఎండీ.మైనొద్దీన్, తూం బుచ్చిరెడ్డి, ఎస్.కనకాచారి, కుంభం జయరాములు, యాసాని పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 28 : అనుమతి లేకుండా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు రూరల్ సీఐ వీరబాబు బుధవారం తెలిపారు. మండలం పరిధిలోని తడకమల్ల శివారులోని మూసీ నది నుంచి మూడు ఇసుక ట్రాక్టర్లుఅక్రమంగా తరలిస్తుండగా ఆలగడప వద్ద పట్టుకొని యజమానులు శౌమూరి శ్రీకాంత్, పంగ శ్రీను, ట్రాక్టర్ డ్రైవర్లు సామ తేజ, రాపోలు సైదులు, గుండ్ల రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో రూరల్, దామరచర్ల, మాడ్గులపల్లి ఎస్ఐలు సతీశ్ వర్మ, రవికుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

- మాడ్గులపల్లి : మండలంలోని పాలేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఆగామోత్కూర్ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన బొడ్డు సాయికుమార్ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండడంతో పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డు సాయికుమార్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి28 :మండలంలోని గోగువారిగూడెం కనకదుర్గ, మహాలక్ష్మి , సరస్వతి ఆలయ ప్రారంభోత్సవ వేడుకలను రెండో రోజు బుధవారం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రతిష్ఠించనున్న విగ్రహాలను జలాభిషేకం చేశారు. సాయంత్రం విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఊరేగించారు.

నల్లగొండ పట్టణంలోని అక్షర స్కూల్‌లో సైన్స్ ప్రదర్శనను పరిశీలిస్తున్న ఎంఈఓ అరుంధతి

మిర్యాలగూడ రూరల్ : యాద్గార్‌పల్లి హైస్కూల్లో సైన్స్ చిత్రాలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు


తిరుమలగిరి(సాగర్) : అల్వాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు రాపోలు పరమేశ్

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

డాక్టర్ సీవీ రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవం బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు వివిధ ప్రయోగాలు తయారు చేశారు. ఆయా పాఠశాలలో ఉత్తమ ప్రదర్శనకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

-నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తాసీల్దార్ జీ. కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి జడ్పీ పాఠశాలలో సైన్స్ ప్రదర్శనకు పరిశీలిస్తున్న ఎంపీడీఓ రాంరెడ్డి, ఉపాధ్యాయులు

కట్టంగూర్ ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్నఉపాధ్యాయులు

మిర్యాలగూడ : కేఎన్‌ఎం కళాశాలలో సీవీ.రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షమయ్య, ఉపాధ్యాయులు

శాలిగౌరారం: గీతాంజలి పాఠశాలలో సైన్స్ ప్రదర్శన

త్రిపురారం: లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ఎస్ఐ వీరశేఖర్

తిప్పర్తి: బాలుర ఉన్నత పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్ఎం నర్సింహనాయక్

నల్లగొండ పట్టణ శివారు చర్లపల్లిలోని ఓక్‌ట్రీ స్కూల్‌లో సైన్స్ ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

ములపల్లి: రావులపెంట స్కూల్‌లో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు.

హాలియా న్యూకిడ్స్ పాఠశాలలో సైన్స్‌ఫెయిర్

నల్లగొండ శ్రీ చైతన్య పాఠశాలలో ..

చండూరు వైస్ ఎంపీపీగా అవ్వారి గీతాశ్రీనివాస్

ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ పల్లె కల్యాణి, వైస్ఎంపీపీ గీత, బీఆర్ఎస్ నాయకులు

చండూరు, ఫిబ్రవరి 28: చండూరు మండల పరిషత్ వైస్ ఎంపీపీగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన గట్టుప్పల్-1 ఎంపీటీసీ అవ్వారి గీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న పుల్లెంల గ్రామానికి చెందిన ఎంపీటీసీ మందడి నర్సిరెడ్డి అకాల మరణం చెందడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది . దాంతో బుధవారం ఎన్నికల అధికారి డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన వైస్ ఎంపీపీ ఎన్నికల్లో గీతను సభ్యులు ఎన్ను కున్నారు. మొత్తం పదిమంది సభ్యులకు కోరం పూర్తి కావడానికి ఆరుగురు సభ్యులు అవసరం ఉండగా ఏడుగురు సభ్యులు హాజరు కావడంతో కోరం పూర్తయింది. దీంతో అవ్వారి గీతను సభ్యులు గొరిగె సత్తయ్య ప్రతిపాదించడంతో గట్టుపల్ ఎంపీటీసీ-2 సభ్యులు చెరుపల్లి భాస్కర్ బలపరిచారు. ఈ తీర్మానాన్ని సభ్యులంతా ఆమోదించడంతో అవ్వారు గీత మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ ముగ్గురు సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కల్యాణి, ఎంపీడీఓ సూపరిటెండెంట్ మనోహర్, ఎంపీటీసీలు గోరిగె సత్తయ్య, కావలి మంగమ్మ, పెందోటి వెంకటమ్మ, తిప్పర్తి లక్ష్మమ్మ పాల్గొన్నారు

అన్నను చంపిన తమ్ముడికి రిమాండ్

- కేసు వివరాలు వెల్లడించిన సీఐ శ్రీనివాస్‌రెడ్డి

హత్య వివరాలను వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

శాలిగౌరారం, ఫిబ్రవరి 28 : మండలంలోని పెర్కకొండారంలో అన్నను హత్య చేసిన తమ్ముడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నకిరేకల్‌లోని శాలిగౌరారం సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాలిగౌరారం సీఐ శ్రీనివాస్‌రెడ్డి హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 26న మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన చర్లపల్లి రాంబాబును ఆయన తమ్ముడు నవీన్ ఇంటి స్థలం విషయంలో గొడవపడి అన్నను కత్తితో నరికి బండరాయితో మోది హత్య చేశాడు. మృతుడి తల్లి పద్మ ఫిర్యాదు మేరకు శాలిగౌరారం ఎస్ఐ ఐలయ్య కేసు దర్యాప్తు చేపట్టారు. నిందితుడు నవీన్‌ను గ్రామంలో అదుపులోకి తీసుకొని విచారించగా ఇంటి స్థలం విషయంలో హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. సమావేశంలో నకిరేకల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి ఎస్ఐ ఐలయ్య ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి: సీడీపీఓ

బాలికలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ చంద్రకళ

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 28: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ అన్నారు. మండల కేంద్రంలోని నవోదయ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి, కరస్పాండెంట్ రేణుక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగమణి, రజిని, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే బాలూనాయక్


సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండరూరల్, ఫిబ్రవరి 28 : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకొంటామని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ అన్నారు. మండలంలోని తెలుగుపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జాన్ యాదవ్, పీసీసీ సభ్యులు జాల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి

- డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి

సామాజిక తనిఖీలో మాట్లాడుతున్న పీడీ నాగిరెడ్డి

త్రిపురారం, ఫిబ్రవరి 28 : గ్రామాల్లో కూలీలకు పని కల్పిస్తూ ఉపాధి వనరులను పెంపొందించాలని డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం 13వ విడుత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2022- 23 సంవత్సరానికి మండలంలోని 32 గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీల గు రించి తెలుసుకున్నారు. మండలంలో మొత్తం రూ.3.47 కోట్ల పనులు జరిగాయని, అం దుకు సరైన మస్టర్ రూల్స్ లేకుండా రికార్డులు మెయింటెన్ చేయని కారణంగా రూ.43,705 రికవరీ విధించినట్లు ఆయన తెలిపారు. ఈ రికవరీని టీఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో పనులు సజావుగా సాగాయని, చిన్న,చిన్న పొరపాట్లు ఉండడం వల్ల రికవరీ ఉన్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ నీటి కొరత లేకుండా చూడాలని నర్సరీలో మొక్కలు పెరిగేలా చూడాలన్నారు. అలాగే 2019లో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారి వివరాలు సేకరించి ఎంబీలు చేయాలని ఆదేశించారు. అనంతరం పీడీ నాగిరెడ్డిని సన్మానించారు. ఎంపీపీ అనుముల పాండమ్మా శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబుడ్స్‌మన్ మహమ్మద్ గోరి, డీపీఓ చకిలం వేణుగోపాల్‌రావు, ఏపీడీ నర్సింహారావు, ఎంపీడీఓ సత్యప్రభ, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఏపీఓ శ్యామల, సూర్యానాయక్, ఎంపీఓ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్, ఫిబ్రవరి 28 : మహాశివరాత్రిని పురస్కరించుకుని మండలంలోని మహాదేవ్‌పూర్‌లో గల వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను మార్చి 8 నుంచి 10 వరకు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తన క్యాంపు ఆఫీసులో బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఆలయం ముందు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, కమిటీ సభ్యులు శివారెడ్డి, రవీందర్, నగేశ్, కొండల్ పాల్గొన్నారు.

నేడు తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం తీర్మానం

నేరేడుగొమ్ము(చందంపేట), ఫిబ్రవరి 28 : నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం పీఏసీఎస్ సొసైటీ చైర్మన్‌పై గురువారం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు. పీఏసీఎస్ పరిధిలోని పలువురు డైరెక్టర్లు డీసీఓ కిరణ్‌కుమార్‌కు అవిశ్వాస తీర్మానం కోరారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు సీఈఓ రాజు తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 28 : మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం పాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు 99592 26308 నంబర్‌కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు సమస్యలను తెలపాలని కోరారు.

వ్యాపారులు సహకరించాలి : డీఎం

మిర్యాలగూడ పట్టణంలోని సాగర్‌రోడ్డు విస్తరణలో భాగంగా బస్టాండ్ ఎదుట డ్రైనేజీ నిర్మాణానికి సంబంధిత శాఖల పర్యవేక్షణలో తవ్వకాలు జరుగుతున్నాయని అందుకు వీధి వ్యాపారులు డబ్బాకొట్లు తొలగింపు కూడా జరుగుతుందని బస్టాండ్ ఎదుట ఉన్న వ్యాపారులు సహకరించాలని డీఎం పాల్ కోరారు. తొలగించిన దుకాణాలు, తోపుడు బండ్లను ఆర్టీసీ ప్రాంగణంలో పెట్టరాదన్నారు. బస్టాండ్ పరిధిలోని దుకాణ సముదాయాలను సంస్థ వేసిన వేలంలో పొందిన వ్యాపారులు నిర్వహించుకుంటున్నారని వారికి ఆటంకం కలిగించొద్దని కోరారు.

ఆర్య సమాజ్ శతాబ్ది వేడుకలను జయప్రదం చేయాలి

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 28: నల్లగొండలోని ఆర్య సమాజ్‌ను ఏర్పాటు చేసి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఆర్య ప్రతినిధ సభ సౌజన్యంతో మార్చి 1నుంచి పట్టణంలోని ఆర్య సమాజ్ మందిర్ లో నిర్వహించనున్న మహర్షి దయానంద సరస్వతి జయంతి వేడుకలు జయప్రదం చేయాలని సభ తెలంగాణ అధ్యక్షుడు విఠల్‌రావు అన్నారు. బుధవారం ఆర్యసమాజ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు యోగా గురువు రామ్‌దేవ్ బాబా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ రాష్ట్ర ప్రతినిధి శ్రీధర్, పతాంజలి రాష్ట్ర అధ్యక్షుడు శివుడు, పటేల్ శివ కుమార్, ఆర్యసమాజ్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి , శంకర్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.